ప్రజాపాలన..పకడ్బందీగా

- 8 రోజులు...6 గ్యారంటీలపై దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల 28 నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు
- చందానగర్ సర్కిల్ 21 పరిధిలోని 4 డివిజన్లలో 16 సెంటర్ల ఏర్పాటు
- శేరిలింగంపల్లిలో 12 కేంద్రాలలో దరఖాస్తుల స్వీకరణ



జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ 21 కార్యాలయం

శేరిలింగంపల్లి/ హఫీజ్‌పేట్: ప్రజలకు చేరువగా పాలన అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారంటీలపై ప్రత్యేక దృష్టి సారించింది. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం ఇప్పటికే ప్రారంభించగా మిగిలిన గ్యారంటీలపై దృష్టి పెట్టింది. ఈ నెల 28 తేదీ నుంచి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్లలో నాలుగు కేంద్రాల చొప్పున 12 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. చందానగర్ సర్కిల్ 21 పరిధిలోని నాలుగు డివిజన్లు చందానగర్, మియాపూర్, హఫీజ్‌పేట్, మాదాపూర్‌లలో ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ..సమయం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. నాలుగు డివిజన్లకు 16 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, ఒక డివిజన్‌కు 4 సెంటర్లు ఏర్పాటుతో పాటు అందులోనే 3 కౌంటర్లు 5 గ్యారంటీల పథకాల కోసం, మరొకటి ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. మహిళలకు 3 కౌంటర్లు, పురుషులకు 1 కౌంటర్ ఉంటుందన్నారు. ఈ నెల 28 వ తేదీ నుంచి వచ్చే 6వ తేదీవరకు (డిసెంబర్ 31, జనవరి1వ తేదీ మినహాయించి) ఈ సెంటర్స్ కొనసాగుతాయని, ఒక్కో కాలనీ వారు వారికి కేటాయించిన రోజు దరఖాస్తులు అందజేసేందుకు రావాలని సూచించారు.

కొండాపూర్ డివిజన్	
అంజయ్యనగర్ కమ్యూటీ హాల్, వార్డు ఆఫీస్	డి.రమేష్, డీఈఈ
మసీద్‌బండ కమ్యూనిటీ హాల్	జగదీశ్వరుడు, ఏఈ
కొత్తగూడ పార్కు, సాయిబాబా టెంపుల్ ఎదురుగా	ఎండీ రవూఫ్, డీపీఓ
మాదాపూర్ కమ్యూనిటీ హాల్, ఇమేజ్ హాస్పిటల్ ఎదురుగా	పి.రమేష్, టీపీబీఓ
గచ్చిబౌలి డివిజన్	
గచ్చిబౌలి వార్డు ఆఫీస్, గౌలిదొడ్డి	కె.విశాలాక్షి, డీఈఈ
రాయదుర్గ వార్డు ఆఫీస్	ఆర్.రమేష్, ఏఈ
జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియం,ఖాజాగూడ	మీనా, ఏఈ
మహిళా భవన్, నల్లగండ్ల	కె.రవీందర్, టీపీబీఓ
శేరిలింగంపల్లి డివిజన్	
శేరిలింగంపల్లి వార్డు ఆఫీస్	స్రవంతి, ఏఈ
తారానగర్ కమ్యూనిటీ హాల్,తుల్జాభవానీ ఆలయం ఎదురుగా	సునీల్‌కుమార్, ఏఈ
పాపిరెడ్డి కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్	యూసుఫ్, యూబీడీ మేనేజర్
మహిళా భవన్, జీహెచ్ఈఎల్, ఓల్డ్ ఎంఐజీ	మల్లయ్య, సీనియర్ ఎంటమాలజిస్ట్

108 మాదాపూర్ డివిజన్ పరిధిలో...

జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం: పి.సురేష్‌కుమార్, ఏఎంసీ : 9989930462
వడ్డెర బస్తీ, మెగాహిల్స్, గుట్టల బేగంపేట్, శ్రీరాంనగర్, వడ్డెరబస్తీ, కావూరిహిల్స్, కాకతీయ హిల్స్, సరోజినినాయుడు నగర్, నవభారతనగర్, సైట్ కాలనీ
అయ్యప్ప సొసైటీ కల్చరల్ క్లబ్, ఎస్.ప్రశాంత్, ఏఈ : 7331151746
అరుణోదయ కాలనీ, హరిజనబస్తీ, సర్వే ఆఫ్ ఇండియా, సిలికాన్ వ్యాలీ, వైఎస్సార్ హిల్స్, సైబర్‌హిల్స్, చంద్రనాయక్ తండా, సాయినగర్ తండా, సాయినగర్, మెగా హిల్స్, చంద్రనాయక్ తండా, శ్రీ స్వామి అయ్యప్ప రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్
జైహింద్ పార్క్, డాక్టర్ అబ్దుల్ బాసిత్, వెటర్నరీ అధికారి : 8121041420
భిక్షపతినగర్, శిల్ప పార్కు, సుభాష్ చంద్రబోస్‌నగర్, రాజారాం కాలనీ, ఆదిత్యనగర్ ఏ బ్లాక్, నందిని నగర్, ఆదిత్య నగర్ బి బ్లాక్, మాధవనగర్, కృష్ణనగర్, మాతృశ్రీనగర్, న్యూసైబర్ వ్యాలీ, వెంకటరమణ కాలనీ, న్యూ సైబర్ వ్యాలీ, గోకుల్ ప్లాట్స్
ఎంపీపీ స్కూల్, ఇజ్జత్ నగర్, బాల్‌రాజ్, డీపీఓ : 9849718257
కొండాపూర్ ముస్లిం బస్తీ, కొండాపూర్ జూబ్లీ గార్డెన్, హనుమాన్‌నగర్, రవికాలనీ, శ్రీబాగ్ కాలనీ, ఇజ్జత్‌నగర్ విలేజ్, ఖానామెట్, ఖానామెట్ ముస్లిం బస్తీ, ఇజ్జత్‌నగర్ వీకర్ సెక్షన్ కాలనీ

109 మియాపూర్ డివిజన్ పరిధిలో ..

జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం, కృష్ణ, సూపరింటెండెంట్ : 9989930318
బీకే ఎన్‌క్లేవ్, ప్రజయ్ షెల్టర్, సాయి జ్యోతినగర్, డాక్టర్ రెడ్డీస్ ఎన్‌క్లేవ్, శ్రీజ బృందావన్ కాలనీ, నాగార్జున ఎన్‌క్లేవ్, కేంద్రీయ విహార్, సాయిజ్యోతినగర్
జేపీ నగర్ కమ్యూనిటీహాల్, కె.సమీర కటారి, యూబిడి మేనేజర్ : 9441476166
మక్తా మహబూబ్‌పేట్, హెచ్ఎంటీ కాలనీ, సత్యనారాయణ ఎన్‌క్లేవ్, కృష్ణ సాయి ఎన్‌క్లేవ్, లక్ష్మి వెంకటనగర్, జనప్రియ వెస్ట్ సిటీ, ఎంఏనగర్, స్టాలిన్ నగర్, సాయిరాంకాలనీ, న్యూ ప్రశాంత్‌నగర్, జేపీనగర్, డీకె ఎన్‌క్లేవ్, సాయిరాంనగర్ కాలనీ, అల్లూరి సీతారామరాజునగర్, మహోద్యయ ఎన్‌క్లేవ్, అరబిందో కాలనీ,శ్రీ రంగాపురం కాలనీ, ప్రశాంత్‌నగర్ కమ్యూనిటీ హాల్, ప్రగతి ఎన్‌క్లేవ్, దుర్గ ప్రసాద్, డిప్యూటీ ఈఈ : 9000701349
వడ్డెరబస్తీ, లంబాడి బస్తీ, న్యూకాలనీ, లక్ష్మీనగర్, బాలాజీనగర్, ఆదిత్యనగర్, సత్యలక్ష్మినగర్, దత్తసాయికాలనీ, కృషినగర్, మియాపూర్, మియాపూర్ విలేజ్, ఫ్రెండ్స్ కాలనీ, ప్రగతి ఎన్‌క్లేవ్, చిరంజీవి నగర్, అమన్ కాలనీ, వీడియా కాలనీ, ఎఫ్‌సిఐ కాలనీ, టీనగర్
నడిగడ్డ తండాలో, సునీల్, డిప్యూటీ ఈఈ : 9154960548
నడిగడ్డతండా, సుభాష్‌చంద్రబోస్‌నగర్, మయూరినగర్, దోవా కాలనీ, శ్రీలా గార్డెన్, నడ్డిగడ్డతండా, సుభాష్‌చంద్రబోస్ నగర్, మయూరినగర్

110 హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో ..

జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం, సి.నాగరాజు, సూపరింటెండెంట్ : 9989930299
కుమ్మరబస్తీ, ముస్లిం బస్తీ, హఫీజ్‌పేట్ విలేజ్, యూత్ కాలనీ, సాయినగర్, కుమ్మరబస్తీ, ముస్లిం బస్తీ, హఫీజ్‌పేట్ విలేజ్
జీహెచ్ఎంసీ పార్కు, హుడా కాలనీ, రామ్మోహన్ రావు, ఏఈ : 6309029543
రామకృష్ణనగర్, ల్యాండ్ మార్కు రెసిడెన్సీ, ఆర్టీసీ కాలనీ, అంజయ్యనగర్, హుడా ఫేజ్ 1, ఫేజ్2, గంగారం, గంగారం విలేజ్, దత్తసాయి ఎన్‌క్లేవ్, సుభాష్‌నగర్, ఇంజనీర్స్ ఎన్‌క్లేవ్, శాంతి నగర్
జనప్రియ కమ్యూనిటి హాల్, ఎస్.ప్రతాప్, ఏఈ, 7331189194
ప్రజయ్‌సిటీ, భాను టౌన్‌షిప్, అంబేద్కర్‌నగర్, జనప్రియ అపార్ట్‌మెంట్స్ ఫేజ్ 1, సాయిరాంకాలనీ, జనప్రియ అపార్ట్‌మెంట్స్ ఫేజ్ 2, ఫేజ్ 3, ఫేజ్ 4, ఫేజ్ 5, జనప్రియనగర్ ఫేజ్ 2
వినాయకనగర్ కమ్యూనిటీ హాల్, అంజయ్య, ఏఈ : 7799212444
ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, సప్తగిరి కాలనీ, బీహెచ్ఈఎల్ హెచ్ఐజీ, మైత్రీనగర్ ఫేజ్ 1, ఫేజ్ 2, ఫేజ్ 3, సరోవర్ ఎన్‌క్లేవ్, పొలమీ ఎస్టేట్, వైశాలీనగర్, ఏపీ గెజిటెడ్ కాలనీ, వాటర్ ఫ్రంట్ ఎన్‌క్లేవ్, మదీనాగూడ విలేజ్, మదీనాగూడ వీకర్ సెక్షన్, ప్రకాష్‌నగర్, ప్రకాష్‌నగర్ వడ్డెర బస్తీ, వినాయకనగర్

111 చందానగర్ డివిజన్ పరిధిలో ....

జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం, గిరి, సూపరింటెండెంట్ : 9000230023
రెడ్డికాలనీ,విద్యానగర్, సురక్ష కాలనీ, డిఫెన్స్ కాలనీ, సత్యం ఎన్‌క్లేవ్, అర్జున్‌రెడ్డి కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, రాజేందర్‌రెడ్డి కాలనీ, కైలాష్‌నగర్, కైలాషనగర్ వీకర్ సెక్షన్, జవహర్ నగర్ కాలనీ, రోడ్ నెం .1,2,3,4, భిక్షపతి కాలనీ, అన్నపూర్ణ కాలనీ, గౌతమ్‌నగర్, వేముకుంట వీకర్‌సెక్షన్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ (ఎస్సీ కాలనీ,శిల్పా ఎన్‌క్లేవ్)
పీజేఆర్ స్టేడియం, వీరానంద్, ఏడీ స్పోర్ట్స్ : 9100910867
రాజీవ్ కాలనీ, ఇంద్రానగర్, వెంకటాద్రినగర్, తారానగర్, తారానగర్ వీకర్ సెక్షన్, శివాజీనగర్, సాయిమూర్తి ఎన్‌క్లేవ్, సిటిజన్ కాలనీ, చందానగర్.
రెడ్డి కాలనీ కమ్యూనిటీహాల్, జి.సంతోష్, ఏఈఈ : 7337364212
రెడ్డికాలనీ వీకర్‌సెక్షన్, శంకర్‌నగర్ ఫేజ్ 1, ఫేజ్ 2, న్యూశంకర్‌నగర్, శంకర్‌నగర్ డూప్లెక్స్ కాలనీ, భవానీపురం, న్యూ శంకర్‌నగర్, రెడ్డి కాలనీ
దీప్తిశ్రీనగర్ పార్కు, విజయ్‌కుమార్, ఇంచార్జి ఏఎంసీ : 9676684555
శ్రీరాంనగర్ కాలనీ, ఇక్రిశాట్ కాలనీ, ఆర్టీసీ కాలనీ (దీప్తిశ్రీనగర్), దీప్తిశ్రీనగర్, శ్రీకృష్ణదేవరాయ కాలనీ, శాంతినగర్, ఆదర్శనగర్, సాయినగర్, పీఏనగర్, విశ్వేశ్వర కాలనీ

జనవరి 17 వరకు ట్రాఫిక్ మళ్లింపు

గచ్చిబౌలి: వరద నీటి డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనుల నేపథ్యంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు మాదాపూర్ ఇంచార్జ్ ట్రాఫిక్ డీసీపీ డీవీవీ శ్రీనివాస్‌రావు తెలిపారు. మణికొండలో సన్‌రైజ్ రెగ్యులాస్ వద్ద వరద నీటి డ్రెయిన్, సీసీ రోడ్డు పనులు జరుగుతున్న క్రమంలో రోడ్డును మూసివేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29 నుంచి జనవరి 17వ తేదీ వరకు పనులు జరుగుతాయని తెలిపారు. మణికొండ మర్రి చెట్టు నుంచి రాయదుర్గం వైపు వచ్చే వాహనదారులు పంచవటి కాలనీ, మల్కం చెరువు, లింక్ రోడ్డు, ఓల్డ్ ముంబై జాతీయ రహదారికి వెళ్లాలని సూచించారు. రాయదుర్గం నుంచి మణికొండ మర్రిచెట్టు వైపు వెళ్లే వాహనాలు ట్రయల్ విల్లాస్ పక్క రోడ్డులో వెళ్లి హుడా కాలనీ మెయిన్ రోడ్డు, శ్రీజాస్ హోమ్ ఫుడ్ వద్ద కుడి వైపు తిరిగి షేక్‌పేట్ ప్రధాన రహదారికి చేరుకుంటారు. మణికొండ ఆంధ్రాబ్యాంక్ వద్ద రైట్ టర్న్ తీసుకొని మర్రిచెట్టు రోడ్డుకు వెళ్లవచ్చన్నారు. ట్రాఫిక్ మళ్లింపును వాహనదారులు గమనించాలని ఆయన సూచించారు.

పింఛన్ పత్రాలు అందజేత


పింఛన్ పత్రాలను అందజేసిన పీఎఫ్ కార్యాలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీదేవి

పటాన్‌చెరు టౌన్: చందాదారులకు చేరువయ్యే విధంగా ప్రయాస్ పథకం ద్వారా పదవి విరమణ పొందుతున్న నెలలోనే పింఛన్ పత్రాలు అందజేస్తున్నామని పటాన్‌చెరు ప్రాంతీయ భవిష్యనిధి కమిషనర్ విశాల్ అగర్వాల్ పేర్కొన్నారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో పెన్నార్ పరిశ్రమలో నిర్వహించిన నిధి ఆప్ కే నికట్ కార్యక్రమంలో డిసెంబర్ నెలలో 13 మందికి పింఛన్ మంజూరు చేయగా, అందులో పదిమంది పింఛను మంజూరు పత్రాలను పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీదేవి అందజేశారు. కార్యక్రమంలో పెన్నార్ పరిశ్రమ యాజమాన్యం, పిఎఫ్ కార్యాలయ అకౌంట్ అధికారి బబుల్‌నాథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో అంతర్జాతీయ సదస్సు

- జనవరి 18 నుంచి 20 వరకు నిర్వహణ

రాయదుర్గం: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ప్రపంచ వ్యాప్తంగా, విభాగాలలో విస్తృతశ్రేణి నిపుణులనుఒక చోట చేర్చడానికి ప్రత్యేక ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగా గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా జనవరి 18 నుంచి 20వ తేదీ వరకు సస్టేనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్(ఎస్‌డీజీ)పై అంతర్జాతీయ సదస్సును నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సదస్సులో భారతదేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా పలువురు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు.

ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్


ఎగ్జిబిషన్‌లో సందడి చేస్తున్న తారలు స్రవంతి చొక్కారపు, ఊర్మిలా చౌహాన్, మోడల్స్

బంజారాహిల్స్: బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణా హోటల్‌లో ఇండియన్ డిజైనర్స్ హాఫ్ ఫ్యాషన్ లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్‌ను బుధవారం సినీ తారలు స్రవంతి చొక్కారపు, ఊర్మిళా చౌహాన్ ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా 75 మంది డిజైనర్లు అరుదైన వస్త్ర కలెక్షన్లు, ఆభరణాలను వివాహాది శుభకార్యాల కోసం ప్రత్యేకంగా రూపొందించి ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. బనారస్ సిల్క్ చీరలు, హ్యాండీ క్రాఫ్ట్స్ ఈ ప్రదర్శనలో విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ నెల 27, 28 తేదీల్లో ఈ ప్రదర్శన ఉంటుంది. కొనుగోళ్ళపై స్పెషల్ బహుమతులు కూడా ఉన్నాయని లక్కీ విజేటర్లకు కూడా బహుమతులు ఉంటాయని వారు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలోని గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. వివరాలను బుధవారం ప్రిన్సిపల్ వెల్లడించారు. అండర్–17 జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో గురుకుల పాఠశాలకు చెందిన శివకుమార్, పుడ్రిక్‌లు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు హయత్‌నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు.

నూతన సంవత్సర వేడుకలు..ఆంక్షలు

రాయదుర్గం: నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా బుధవారం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పరిమితులు, మార్గదర్శకాలను జారీ చేశారు. సైబరాబాద్ సీపీ అవినాష్‌మహంతి ఆదేశాలపై సైబరాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ పలు మార్గదర్శకాలను విడుదల చేశారు.

క్యాబ్‌లు, ట్యాక్సీ, ఆటో డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలి

క్యాబ్లు, టాక్సీ, ఆటో డ్రైవర్లు, ఆపరేటర్లు ఖచ్చితంగా యూనిఫామ్ ధరించాలి. అన్ని డాక్యుమెంట్లను తమ వెంట ఉంచుకోవాలి, క్యాబ్ డ్రైవర్లు ఎలాంటి పరిస్థితులలోనూ రైడ్ నిరాకరించ కూడదు, ఇది మోటారు వాహనాల చట్టం 1988లోని సెక్షన్ 178 ప్రకారం ఉల్లంఘనకు పాల్పడితే బండి నెంబర్, సమయం, ప్రదేశం మొదలైన వివరాలతో వాట్సాప్ 9490617346కు ఫిర్యాదు చేయవచ్చు. ప్రజలతో అనుచితంగా ప్రవర్తించకూడదు లేదా అదనపు చార్జీలు డిమాండ్ చేయరాదు.

బార్లు/పబ్/క్లబ్‌లకు సూచనలు..

- ఏదైనా బార్/పబ్/క్లబ్‌లు తమ ప్రాంగణంలో మద్యం సేవించిన వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి.
- ప్రజలు ఓవర్ స్పీడ్, రాంగ్‌రూట్, సిగ్నల్ జంప్, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా నడపడం ..నిబంధనలు ఉల్లంఘిస్తే వారిని గుర్తించేందుకు ప్రత్యేక కెమెరాలు అమర్చడం జరిగిందని వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.
- సైబరాబాద్ పరిధిలోని అన్ని రహదారులపై రాత్రి 8 గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తారు
- సరైన పత్రాలు సమర్పించని పక్షంలో వాహనాలను తాత్కాలికంగా పోలీసు వారు స్వాధీనం చేసుకుంటారు.
- మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు
- వాహనాలలో అధిక డెసిబుల్ సౌండ్/మ్యూజిక్ సిస్టమ్‌ను ఉపయోగించరాదు
- ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో.. టమాట 25, పచ్చిమిర్చి 50(నల్లవి),70 (తెల్లవి), బెండ 70, కాకర 60, దొండ 70, దోస 40, ఆలు 25, చామ 60, కీర 25, బీర 70, వంకాయ 60, గోకర 70, బీన్స్ 60, బీట్‌రూట్ 50, క్యాప్సికమ్ 70, క్యాబేజీ 25, క్యారెట్ 60, చిక్కుడు 70, ఉల్లి 40 (1 కేజీ), ములక్కాయలు (1) 10 , క్యాలీఫ్లవర్ (1) 40, సొరకాయ (కేజీ) 30, అల్లం 250, వెల్లుల్లి 250.

ప్రజాపాలనపై ఎమ్మెల్యే సమీక్ష



ప్రజా పాలన కార్యక్రమంపై సమీక్ష చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీంలకు అర్హులైన పేద, మధ్య తరగతి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. బుధవారం శేరిలింగంపల్లి వెస్ట్ జోనల్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్లతో కలిసి ప్రజాపాలనపై ఆయన సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆరు గ్యారంటీలలో మహాలక్ష్మీ, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రైతు భరోసా తదితర పథకాలకు అర్హులైన వారు ఆధార్ కార్డు, తెల్ల రేషన్‌కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫొటో, దరఖాస్తుకు జతపర్చాలని సూచించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఆర్‌డీఓ మల్లయ్య, స్పెషల్ ఆఫీసర్లు కోటేశ్వర్‌రావు, వాణిశ్రీ, ఉప కమిషనర్లు రంజిత్‌రెడ్డి, వంశీకృష్ణ, కార్పొరేటర్లు హమీద్ పటేల్, జగదీశ్వర్‌గౌడ్, పూజితగౌడ్, రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్‌గౌడ్, మంజుల, మాజీ కార్పొరేటర్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

త్వరలో విద్యుత్ కనెక్షన్లు

జిన్నారం(పటాన్‌చెరు): ఖాజీపల్లిలో నూతనంగా ఏర్పడిన కాలనీకి త్వరలో విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేస్తామని జిన్నారం విద్యుత్ ఏఈ రాజు తెలిపారు. మండలంలోని ఖాజీపల్లి గ్రామంలో గల 181 సర్వే నంబర్‌లో ఇటీవల నిరుపేదలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల పనులు వేగంగా జరుగుతున్న క్రమంలో విద్యుత్ లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నామని, ఈ సమస్యను పరిష్కరించాలని నిరుపేదలు విన్నవించారు. దీంతో బుధవారం విద్యుత్ ఏఈ రాజు సిబ్బందితో వచ్చి కాలనీని పరిశీలించారు. కాలనీకి అవసరమయ్యే విద్యుత్ పోల్స్ , ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో కాలనీకి విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ భార్గవ్, ఉపసర్పంచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఆత్మీయ సమావేశం




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, చందానగర్,మియాపూర్, మాదాపూర్, హఫీజ్‌పేట్, భారతినగర్ డివిజన్ల పరిధిలోని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలకు కార్యాచరణతో ముందుకు సాగుదామన్నారు. ప్రస్తుతం వచ్చిన మెజార్టీ కంటే మరింత ఎక్కువగా మెజార్టీ వచ్చేలా అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు హమీద్‌పటేల్, రాగం నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజులారఘునాథ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గం: గురుకుల పాఠశాలల్లో చేరేందుకు 2024–25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను కోరుతున్నట్లు గౌలిదొడ్డిలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ శారద తెలిపారు. ఇంగ్లిష్ మీడియంలో బోధన ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం 4వ తరగతి చదివే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. విద్యార్థుల ఆధార్‌కార్డు, బోనఫైడ్‌తో పాటు రూ.100 చెల్లించి జనవరి 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సోనియా, రేవంత్ చిత్రపటాలకు పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న జగదీశ్వర్‌గౌడ్, నాయకులు

శేరిలింగంపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజల సంక్షేమం అని పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. 6 గ్యారంటీల అమలును స్వాగతిస్తూ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం వద్ద బుధవారం సోనియాగాంధీ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు జెరిపేటి జైపాల్, రఘునందన్‌రెడ్డి, గపూర్, సాంబశివరావు, నాగేశ్వర్‌రావు, ఏకాంత్‌గౌడ్, వీరేశంగౌడ్, మాజీ కౌన్సిలర్ సునీతారెడ్డి పాల్గొన్నారు.

నాలుగుచోట్ల దరఖాస్తులు లభ్యం

- కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నాలుగుచోట్ల ఆరు గ్యారంటీల దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని నల్లగండ్లలోని మహిళాభవన్, గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయం, ఖాజాగూడ ఇండోర్ స్టేడియం, రాయదుర్గం వార్డు కార్యాలయాల్లో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కరోనా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతిఒక్కరూ విధిగా మాస్క్ ధరించి రావాలని ఆయన సూచించారు.

నృత్యానందం


మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆలిండియా క్రాఫ్ట్‌మేళాలో భాగంగా బుధవారం దుర్గేష్ నందిని శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శన అలరించింది. ఇందులో బ్రహ్మాంజలి, నటేశకౌతం, జతిస్వరం, కాలభైరవాష్టకం అంశాలను ప్రదర్శించారు. అలాగే ప్రణవి తుమ్మటి శిష్యబృందం మూషిక వాహన, ముద్దుగారే యశోద, మరకతమణిమయ, రామదాసు కీర్తన, లింగాష్టకం, కృష్ణం కలయసఖి , గరుడ గమన తదితర అంశాలతో అలరించారు.

సీఆర్ ఫౌండేషన్‌లో ముగ్గుల పోటీలు

హఫీజ్‌పేట్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని, పారిశుధ్యాన్ని, విజ్ఞానాన్ని మేళవించే సనాతన సాంప్రదాయమే ముగ్గులు అని అన్నారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్‌మెంట్ కల్చర్ పెరిగిన తరువాత మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు భవిష్యత్తు తరానికి అందించడానికి, మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కల్పన, సరోజ, సర్వసతి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మల్లేష్, విష్ణు ప్రసాద్, జనార్దన్, మహిళా నాయకురాలు వాణి సాంబశివావు, రొటేరియన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



'ప్రజాపాలన' అవగాహన సమావేశం

హఫీజ్‌పేట్ : ప్రజాపాలన కార్యక్రమంపై బుధవారం చందానగర్‌లోని అంబేద్కర్ కళ్యాణ మండపంలో అధికారులు, సిబ్బందికి ఉపకమిషనర్ వంశీకృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28వ తేదీ నుంచి 2024 జనవరి 06వ తేది వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమంలో సెంటర్ల వద్దకు వచ్చే దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి సెంటర్ వద్ద రోజువారీగా బస్తీలు, కాలనీల పేర్లను ఫ్లెక్సీల ద్వారా తెలియజేయాలన్నారు. వివిధ సెంటర్ల ఇంచార్జి అధికారులు, ఏఎంసీ సురేష్, ఈఈ శ్రీకాంతి, ఏసీపీ రాజ్‌కుమార్, ఏఎంహెచ్ఓ డాక్టర్ కార్తీక్, శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225455
9912225462